# అభివృద్ధి మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్నా

- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



చౌటుప్పల రూరల్ : దండు మల్కాపురంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల రూరల్, అక్టోబర్ 3 : నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో ఆరు నెలలుగా అభివృద్ధి పనులు నిర్విరామంగా కొనసాగుతున్నాయని అభివృద్ధి మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తున్నానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో రూ.1.50 కోటితో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, గౌడ,రజక, ఎస్సీ కులస్తుల కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గెలిచిన నాటి నుంచి నేటి వరకు నియోజక వర్గంలో పర్యటిస్తూ ప్రజలకు నిరంతరం సేవ చేస్తున్నానని అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్నా నాయకులు ఎవరో ప్రజలు గుర్తిస్తున్నారని, ప్రజా సేవచేసే వారికే ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. అనంతరం ధర్మోజిగూడెం గ్రామంలో పర్యటించి గ్రామంలో చేపట్టాల్సి పనులపై గ్రామ వీధుల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను గుర్తించారు. గ్రామంలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరలో ప్రారంభిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మల్కాపురం సర్పంచ్ ఎలువర్తి యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గిర్కాటి నిరంజన్‌గౌడ్, ఉప సర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, సుంకరి సత్యనారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్ దౌడి బాలరాజు, వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మస్తాన్ బాబు పాల్గొన్నారు.

### మున్సిపల్ మీటింగ్ హాల్ నిర్మాణ పనుల పరిశీలన

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ మీటింగ్ హాల్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. వాటిపై తగిన సూచనలు చేశారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట కౌన్సిలర్లు బాబా షరీఫ్, ఆలె నాగరాజు, కోరగోని లింగస్వా మి, బండమీది మల్లేశ్, సుల్తాన్ రాజు, తాడూరి పరమేశ్, సందగళ్ల విజయ, కాంశెట్టి శైలజ పాల్గొన్నారు.

## నేడు గిరిజన గురుకుల పాఠశాల ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 3 : మునుగోడు ఉప ఎన్నికల్లో గిరిజన గురుకుల పాఠశాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ ప్రకారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బాలుర గిరిజన గురుకుల పాఠశాలను మంజూరు చేస్తూ సీఎం కేసీఆర్ ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గిరిజన గురుకల పాఠశాలను బుధవారం ప్రారంభించనున్నారు. మండల కేంద్రంలో తాత్కాలిక భవనంలో బాలుర గిరిజన గురుకుల పాఠశాల నిర్వహిస్తున్నారు .ప్రస్తుతం గిరిజన గురుకుల పాఠశాలలో 5,6వ తరగతులకు అడ్మిషన్లు జరుగుతున్నాయి. ఇప్పటి వర కు 50 మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నారని గిరిజనఒ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## నేడు చండూరు ఆర్డీఓ కార్యాలయం ప్రారంభం

- ప్రారంభించనున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

చండూరు అక్టోబర్ 3: ఉప ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేరింది. చండూరు కేంద్రంగా ఐదు మండలాలతో ఆర్డీఓ కార్యాలయం బుధవారం విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి కార్యాలయం ప్రారంభించనున్నారు. గతంలో నాంపల్లి, మర్రిగూడ మండలాలు దేవరకొండ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉండగా చండూరు, మునుగోడు గట్టుప్పల మండలాలు నల్లగొండ డివిజన్ పరిధిలో ఉండేవి. ఇప్పటి నుంచి చండూరు డివిజన్ పరిధిలోకి రానున్నాయి. చండూరు, మునుగోడు, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ మండలాల ప్రజలకు సేవలు అందనున్నాయి. అలాగే చం డూరు మండలం ఇడికుడ నుంచి నాంపల్లి మండలం ముష్టిపల్లి వరకు రూ.56 కోట్లతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులు, చండూరు మండలం బంగారిగడ్డలో మంత్రి జగదీశ్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.

### ఏర్పాట్లు పరిశీలన



చండూరు: ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చండూరులో ఏర్పాటు చేయనున్న ఆర్డీఓ కార్యాలయ భవన ప్రారంభోత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమానికి రైతులు నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆయన వెంట తాసీల్దార్ రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, కొండ్రెడ్డి యాదయ్య, సర్పంచులు చొప్పరి అనురాధావెంకన్న, నల్ల లింగయ్య ఉన్నారు.

## దండు మల్కాపురం గౌడ కమ్యూనిటీ హాల్‌కు నిధుల మంజూరుపై హర్షం

- ఎమ్మెల్యే కూసుకుంట్లకు గ్రామస్తులు కృతజ్ఞతలు

చౌటుప్పల రూరల్, అక్టోబర్ 3 : మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి గౌడ సంఘం గ్రామ నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. గౌడ కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ. 15లక్షల రూపాయలను కేటాయించి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మరోసారి ఎన్నికల్లో గెలిచి అభివృద్ధి పనులు కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో గౌడ సంఘం అధ్యక్షుడు కలగోని శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి పొట్లపల్లి శివ శంకర్ గౌడ్, మునుకుంట్ల సుధాకర్‌గౌడ్, సుంకరి సత్యనారాయణగౌడ్, రమేశ్‌గౌడ్, వరిగంటి శ్రీను,శాగమహేశ్,బుర్ర ముత్యాలు, స్వామి, ఎండబెట్ల మహేశ్, సందగళ్ల శేఖర్ ఉన్నారు.

## నిరు పేదలకు వరం సీఎం సహాయ నిధి



చౌటుప్పల్: చెక్కు అందజేస్తున్న నిరంజన్‌గౌడ్

చౌటుప్పల్, అక్టోబర్ 3: సీఎం సహాయ నిధి నిరుపేద కుటుంబాలకు వరమని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నిరంజన్ గౌడ్ అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో మంగళవారందామెర గ్రామానికి చెందిన మాదిరెడ్డి కౌసమ్మకు మంజూరైన రూ.60వేల సీఎం సహాయ నిధి చెక్కును లబ్ధిదారురాలి కుటుంబసభ్యులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నారెడ్డి అండాలు సాయిరెడ్డి, ఉపసర్పంచ్ నిమ్మల మమతాశేఖర్ గౌడ్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు సాతిరి బానుచందర్, నారెడ్డి శేఖర్‌రెడ్డి, మాదిరెడ్డి మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### శాలిగౌరారంలో..

శాలిగౌరారం : మండలంలోని పలు గ్రామాలకు చెందిన 13 మంది బాధితులకు సీఎం సహాయనిధి నుంచి రూ.4.26,500 లక్షలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ప్రత్యేక చొరవతో మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కంబాలపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి :లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- కేతేపల్లి, నార్కట్‌పల్లి మండలాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం

కేతేపల్లి, అక్టోబర్ 3 : రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఇప్పలగూడెం గ్రామ శివారులో రూ.2.70 కోట్లతో ఎఫ్‌సీఐ గోదామ్‌కు నలువైపులా నిర్మించనున్న ప్రహరీ నిర్మాణ పనులు, మూసీ కుడి కాలువ నుంచి రైతువేదిక వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం ఆయన శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం మండల కేంద్రంలోని జ్యోతి ఫంక్షన్‌హాల్‌లో 354 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు, 18 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, మహిళలకు బతుకమ్మ చీరెలను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా చేయని విధంగా సీఎం కేసీఆర్ ఆడబిడ్డల పెండ్లిళ్లకు అండగా ఉంటూ కల్యాణలక్ష్మి రూపంలో అందిస్తున్నారని తెలిపారు. సొంత ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కోసం గృహలక్ష్మి పథకంను సీఎం కేసీఆర్ ప్రారంభించారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, తాసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు బడుగుల శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీఓ లక్ష్మారెడ్డి, సర్పంచులు బచ్చు జానకీరాములు, కట్ట శ్రవణ్‌కుమార్, గోలి మంజుల, జాల వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ డి.నర్మద, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిముట వెంకన్నయాదవ్, నాయకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలకు సైన్స్ పరికరాలు అందజేత

నకిరేకల్ : మండలంలోని నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు జడ్పీ నిధులతో ఓగోడు, మంగళపల్లి, నోముల, తాటికల్ ఉన్నత పాఠశాలలకు మంజూరైన సైన్స్ పరికరాలను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బుధవారం క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో నకిరేకల్, కేతేపల్లి జడ్పీటీసీలు మాద ధనలక్ష్మినగేశ్‌గౌడ్, బొప్పని స్వర్ణలతా సురేశ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, ఎంఈఓ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

### గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ: ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ గార్డెన్‌లో మంగళవారం గృహలక్ష్మి పథకం కింద మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే బతుకమ్మ చీరెలు, మండల విద్యార్థులకుకు సీఎం కేసీఆర్ క్రీడ కిట్లను అందజేశారు. అలాగే చిన్ననారాయణ పురం నుంచి చౌడంపల్లి వరకు బీటీ రోడ్డు మరమ్మతుకు శంకుస్థాపన చేశారు. బెండల్‌పహాడ్, తొండల్‌వాయి, నెమ్మాని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. బీసీలకు ఆర్థిక సాయం, గృహలక్ష్మి, దళిత బంధు ఇట్టి పథకాలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ పట్టణాభివృద్ధికి సహకరించాలి

- మున్సిపల్ సమావేశంలో చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్‌న వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్,అక్టోబర్3 : చౌటుప్పల్ పట్టణాభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు కోరారు. మంగళవారం నిర్వహించిన మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నకొండూర్ రోడ్డు విస్తరణ చేపట్టాలని , గాంధీ పార్కులో మహాత్మాగాంధీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి పార్కును అభివృద్ధి చేయాలని తీర్మాణం చేశారు. అలాగే పట్టణకేంద్రంలోని సర్వీసు రోడ్డు ట్రాఫిక్ అసౌకర్యాలను కలుగకుండా చూడాలన్నారు. కొత్త మున్సిపల్ భవనాన్ని కూడా నిర్మించడంతో పాటు నాగులకుంట ఆధునీకరణ, దాని చుట్టూ ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని కూడా తీర్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీసీరోడ్లు, డ్రైనేజీలకు కూడా నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, వార్డు కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి బండమీది మల్లేశ్, అంతటి విజయలక్ష్మి, పోలోజు వనజ, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల, కొయ్యడ సైదులు గౌడ్, దండ హిమబిందు, బొడిగె అరుణ, పోలోజు శ్రీధర్‌బాబు, సుల్తాన్ రాజు, ఉబ్బు వరమ్మ, కామిశెట్టి శైలజ, ఎండీ బాబాషరీఫ్ పాల్గొన్నారు.